తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
21 మే 2026
పేజీలు : 8
Follow :

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ

### ఐటీ శాఖ మంత్రిని కలిసిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్



**ఇల్లంతకుంట మే 20(జనంసాక్షి )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన మారవేణి చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్రసెక్రటేరియట్ లో శాసనసభ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ మేని ఫెస్టో అమలు సాధన సమితి. విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కమిటీలు కలిసి దివ్యాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు , కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక, ఆర్థిక, స్థానిక సంస్థల రాజకీయ రిజర్వేషన్లు కల్పిచాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరింది. రాష్ట్రంలో దివ్యాంగులు ఎన్నో సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వచ్చే క్యాబినెట్ మీటింగ్ లో వికలాంగుల విషయాలను చర్చించి వారికి ఏర్పాటు చేసిన 2016 దివ్యాంగుల చట్టం పూర్తిస్థాయిలో అమలుచేసి ఉపాధి అవకాశాలు పెంపు, విద్యలో ప్రత్యేక సదుపాయాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ల అమలు, స్వయం ఉపాధి పథకాల బలోపేతం, ఐటీ పరిశ్రమ రంగాలలో దివ్యాంగులకు అన్ని రకాల అవకాశాలు కల్పించాలని మంత్రి దృష్టికి కతీసుకెళ్లడం జరిగింది. మంత్రి శ్రీధర్ బాబు దివ్యాంగుల సమస్యల పై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి క్యాబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం . విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నకరకంటి అశోక్. రాష్ట్ర రాష్ట్ర విశ్వవిద్యాలయల ఫోరం సభ్యులు వేణు గౌడ్ వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వంశరాజ్ రామచంద్రం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రామగుండంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

## ○డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**అంతర్గాం, జనంసాక్షి:**
రామగుండం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో భాగంగా రామగుండం సీఐ కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది,డాగ్ స్క్వాడ్ బృందం కలిసి ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు రామగుండం మజీద్ టర్నింగ్ ప్రాంతం, స్మోకింగ్ జోన్లు,పాన్ షాపులు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను పరిశీలించారు. అక్కడి పరిస్థితులను పోలీసులు గమనించారు. తనిఖీల సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలతో మాట్లాడి తనిఖీ నిర్వహించడానికి గల కారణాలను వివరించారు. ప్రజల భద్రత కోసం,నేరాలను ముందుగానే అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా,ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. రామగుండం ప్రాంతంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు,నేరాలకు అవకాశం లేకుండా చేయడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం ఎస్సై వెంకట్, నార్కోటిక్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది,స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసిద్ధరామేశ్వర స్వామి క్షేత్రంలో వైభవంగా కోటి మహారుద్ర,శ్రీసూక్త పారాయణములు



భిక్కనూరు మే 20 (జనం సాక్షి మండల ప్రతినిధి)
మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహా క్షేత్రంలో బుధవారం రోజున దేవాలయంలో కోటి మహారుద్ర, కోటి శ్రీ సూక్త పారాయణములు అత్యంత వైభవంగా నిర్వహించారు, ఇందులో భాగంగా ఈ క్షేత్రంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను రంగంపేట, తొగుట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద స్వామి వారి సమక్షంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది, ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది వేద బ్రాహ్మణోత్తముల చేత రుద్ర పారాయణాలు, శ్రీ సూక్త పారాయణలు శాస్త్రక్తంగా నిర్వహించారు స్వామివారికి విశేష అభిషేకాలలో భాగంగా స్వామి వారికి విశేష పూజలు,108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం, 350 మామిడి పండ్ల రసం తో అభిషేకం, 15 కిలోల డ్రై ఫ్రూట్స్(ఎండిన ఫలాలు) తో పాటు స్వామివారికి లక్ష పుష్పార్చన అభిషేకం ఘనంగా నిర్వహించారు, అనంతరం మాత భువనేశ్వరి అమ్మవారికి కమలాఅర్చన(తామర పువ్వులతో అభిషేకం వైభవంగా నిర్వహించారు.

**పీఠాధిపతుల ప్రవచనాలు**

పూజా కార్యక్రమాలు అనంతరం స్వామి వారు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు, ఈ సిద్ధ క్షేత్రంలో ఉన్న “సిద్ధ సంకల్పం” వలనే ధార్మికమైన సంకల్పాలన్నీ నెరవేరుతాయని వారు ఈసందర్భంగా పేర్కొన్నారు, ఈ సందర్భంగా గతంలో కూడా ఈ దేవాలయంలో 1331 లీటర్ల పెరుగుతో స్వామివారికి విశేషా అభిషేకం చేసినట్లు గుర్తు చేశారు, ఈ మహోత్సవ కార్యక్రమంలో శ్రీ క్షేత్ర పీఠాధిపతులు శ్రీ మధుసూదానంద సరస్వతి స్వామి వారు పాల్గొని భక్తులకు ఆశీస్సులు అందించారు,ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు హాజరై స్వామివారిని దర్శించుకుని పీఠాధిపతుల ఆశీర్వచనాలు పొందారు, ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకొడకండ్ల రామగిరి శర్మ,శ్రీకొడకండ్ల సిద్ధగిరి శర్మ,శ్రీన్యాలకంటి రాజేశ్వరశర్మ, అలయ కార్యనిర్వణ అధికారి పి. శ్రీధర్,ఆలయ పున:నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి,భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్,పి.సి.సి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గజవాడ లావణ్య నాగరాజు,వివిధ ప్రాంతాల జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు.



# ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం..

## తాహసిల్దార్ జయంత్ కుమార్..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 20 (జనంసాక్షి)**
వేములవాడ మున్సిపల్ పరిధి, అర్బన్ మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేసినట్లు తాసిల్దార్ జయంత్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములవాడ లోని ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి 20 ట్రాక్టర్ల ద్వారా 2000 బస్తాలను వారికి కేటాయించిన అలాట్మెంట్ సెంటర్లకు తరలించడం జరిగిందన్నారు. అర్బన్ మండలంలోని అనుపురంలో ఒక లారీ ద్వారా 800 బ్యాగులు, రుద్రారంలో ఒక లారీ ద్వారా 700 బ్యాగులు, మారుపాకలో ఒక లారీ ద్వారా 700 బ్యాగులను తరలించడం జరిగిందన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని, అర్బన్ మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేశామని దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట ఆర్ఐలు శ్రీనివాస్ శ్రీధర్ పాల్గొన్నారు.



# రేకొండలో ఘనంగా బీరప్ప కామరాతి కళ్యాణ వేడుకలు

### వైభవంగా జరుగుతున్న బీరప్ప స్వామి జాతర

### ఆకట్టుకున్న నాగవెల్లి పట్నం,పలు వేషధారణలు



**చిగురుమామిడి మే20(జనంసాక్షి):**మండలంలోని రేకొండ గ్రామంలో కుర్మ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవ వేడుకలు బీరప్ప కమిటీ అధ్యక్షుడు పీరిల్ల అశోక్ ఆధ్వర్యంలో 10రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఈ వేడుకలలో బియ్యం సుంకు,బోనాలు,డోలు చప్పుళ్లు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. బుధవారం ఆలయం ముందు నాగవెల్లి పట్నం,కామరాతి, బీరయ్య,మహంకాళి వేషాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుని ఆలోచింపచేసాయి.ఒగ్గు కళాకారులు బీరప్ప చరిత్రను కథ రూపంలో భక్తులకు వివరించారు. బీరప్ప జాతరలో భాగంగా పోచమ్మ బోనాలు,రఘు బోనం, గంగ బోనం,వీరబోనం, సుంకుపట్టుట,లగ్గం బోనాలు, నాగవెల్లి బోనాలు, తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు. బీరప్ప జాతర విజయవంతానికి అన్ని రకాలుగా సహకరించిన గ్రామస్తులకు,భక్తులకు, వివిధ కుల సంఘాల నాయకులకు వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీరప్ప కమిటీ అధ్యక్షుడు పీరిల్ల అశోక్,సంఘం సభ్యులు పిక్కల అంజయ్య, పీరిల్ల రవీందర్,పీరిల్ల తిరుపతి,ఎగ్గిడి శ్రీనివాస్,శేరాలు, పీరిల్ల బీరయ్య,పీరిల్ల అజయ్, కంప కుమార్,రమేష్,అన్న ప్రకాష్,అన్న కొమురయ్య,అన్న సదానందం,అన్న యాదగిరి,యూత్ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలి

### సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రం ప్రభుత్వం




**కోరుట్ల, జగిత్యాల జిల్లా, జనం సాక్షి :-** రెండు సార్లు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ నేత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల అనంతరం, ఇరాన్, అమెరికా, జరిగిన యుద్ధం బూచి చూపి, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఒకే వారంలో రెండుసార్లు పెంచి సామాన్య ప్రజలపై, భారాన్ని మోపుతోందని, విమర్శించారు. ఇందన ధరల పెరుగుదల కారణంగా రవాణా ఖర్చులు పెరిగి, నిత్యవసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతున్నాయని, పేర్కొన్నారు. దీంతో మధ్యతరగతి పేద ప్రజల జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, కొక్కుల శాంత, ఎన్నంరాధా, మహమ్మద్అలీ, ఎండి, సమీర్, అందే వంశీకృష్ణ, వెన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రామగుండంలో దీప్తి మహిళా సమితి స్వచ్ఛతా కార్యక్రమం

**గోదావరిఖని, మే 20 (జనంసాక్షి):**రామగుండం-ఎన్ టి పి సి ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. సమాజ శ్రేయస్సు, పరిశుభ్రమైన పరిసరాల పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛతను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి రోజు పాటించే అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు.దీప్తి మహిళా సమితి సభ్యులు ఉత్సాహంగా పాల్గొని రామగుండం పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించి, ప్రజలకు సరైన వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత అవసరంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు సామాజిక మార్పుకు మార్గదర్శకులుగా నిలుస్తూ, పరిశుభ్రత సంస్కృతిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని స్పష్టమైంది. స్థానికులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

# తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు



**ముస్తాబాద్ మే 20 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో తాసి ల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు మండలంలో రైతుల సమస్యలను వివరించి , ఐకెపి , ముస్తాబాద్, పోతుగల్ సొసైటీ మార్కెట్లలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఉపశమనం కలిగించాలని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఒక వైపు గోనె సంచుల కొరత .మరో వైపు హమాలీల కొరతమరో వైపు లారీల కొరత మరి ఒక బస్తాకు 42.500 గ్రాముల ధాన్యం సేకరించగా క్వింటాలుకు 5 కిలోల ధాన్యాన్ని రైతు వద్ద దోపిడి చేస్తున్నారు . రైస్ మిల్ యజమానులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అధికారులు చెప్పిన పెడుతున్నారు. రోని కార్తీ దగ్గరికి వచ్చే కొనుగోలు కాకపాయ రైతులు ఇబ్బందులక గురిచేస్తున్న ప్రభుత్వం ఇప్పటికే సేకరించిన ధాన్యం వాహనాలను 3 నుండి నాలుగు రోజులు రైస్ మిల్లులో దిగుమతులు చెయ్యక 42డీ ఎండలో రైతులు రాత్రి పగలు కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తు సొమ్మసిల్లి పోతున్నారని ప్రభుత్వానికి కనిపించడం లేదా.మరో వైపు లిఫ్టింగ్ చేసిన ధాన్యం రైస్ మిల్లు వద్ద తక్కువ బరువు వచ్చిందని రైతుల వద్ద అధిక తూకం తో పాటు దిగుమతులు ఆపేసి మరోమారు అధిక ధాన్యాన్ని రైతుల వద్దె కటింగ్ పేరుతో వసూల్ చేయడం రైతు శ్రమను లాక్కోవడం అని .ఈ ప్రభుత్వం రైతుల పాలిట రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తుందని దిన్ని వెంటనే ఆపివేయాలని.న్యాయబద్ధంగా రైతుల వద్ద ధాన్యం సేకరించి సకాలం లో రైతు ఖాతాల్లో డబ్బుకు జమ అయ్యేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .లేని యెడల రాష్ట్రా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, సర్పంచ్ లు మెంగని శ్రీనివాస్, శ్రీనివాస రావు,ఉప సర్పంచ్ లు కోలా కృష్ణా, గాడిచర్ల శ్రీనివాస్ లు, మండల ఉపాధ్యక్షులు మహేష్,కార్యదర్శి సర్దని నందం,వెంకన్న , మహేష్,కార్తీక రెడ్డి,వేణుగోపాల్, బెదురు ప్రశాంత్, మహేష్, రాయం రాజు, దీటి సత్తయ్య, వెంకట్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఈ-ఫార్మసీని నిలిపివేయాలి

## స్వచ్ఛందంగా మూతపడిన మెడికల్ షాపులు



**ముస్తాబాద్ మే 20 (జనం సాక్షి)** ముస్తాబాద మండల కేంద్రంలో మెడికల్ షాప్ నిర్వాహకులకు మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆన్‌లైన్ మందుల విక్రయాల విధానం ఈ-ఫార్మసీ చిన్న తరహా మెడికల్ వ్యాపారుల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోందని, దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలో మెడికల్ వ్యాపారులు నిరసన గళమెత్తారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి తమ నిరసన తెలిపారు. ఉదయం నుంచే మెడికల్ షాపుల యజమానులు దుకాణాలను తెరవకుండా ఆందోళనలో పాల్గొన్నారు. ఈ-ఫార్మసీ విధానం అమల్లోకి వస్తే స్థానికంగా ఉన్న వేలాది చిన్న మెడికల్ షాపులు మూతపడి, లక్షలాది మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సంస్థలు ఇస్తున్న ఆఫర్లతో తాము పోటీ పడలేకపోతున్నామని, దీనివల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని వారు పేర్కొన్నారు. కేవలం వ్యాపార కోణంలోనే కాకుండా, రోగుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ-ఫార్మసీ విధానం ప్రమాదకరమని వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. ఆన్‌లైన్ వేదికల ద్వారా నకిలీ మందులు విక్రయించే అవకాశం ఉందని, తద్వారా రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మందుల అమ్మకాల్లో నాణ్యత, నిబంధనల అమలులో ఈ-ఫార్మసీ సంస్థల వల్ల అనేక లోపాలు జరుగుతాయని వారు ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, చిన్న వ్యాపారుల ప్రయోజనాలను కాపాడాలని, రోగుల ఆరోగ్య హితం కోరి ఈ-ఫార్మసీ విధానాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని మెడికల్ షాపుల యజమానుల సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. మెడికల్ షాపులు బంద్ కావడంతో మందుల కోసం వచ్చిన రోగులు ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, వార్డు సభ్యులు, మెడికల్ షాప్ నిర్వాకులు పాల్గొన్నారు

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## కరీంనగర్ రీజనల్ మేనేజర్ కత్తి శ్రీనివాస్




**సైదాపూర్ మే 20 యజనం సాక్షి)** తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను రైతులు, వ్యాపారులు, సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు కరీంనగర్ రిజనల్ మేనేజర్ కత్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతనశాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. .వ్యవసాయం, వ్యాపారం, విద్య, గృహ నిర్మాణం, వాహనాల కోనుగోలుకు రుణ సదుపాయం, భీమా పథకాలు, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, రుణం సదుపాయం, ఇతర బ్యాంకు సేవలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర, సీనీయర్ మేనేజర్ ఆపరేషన్స్ సుబ్బారావు, సీనియర్ మేనేజర్ బిజినెస్ వంశికృష్ణ, ఉప్పల్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రాజు, వెన్నేపల్లి విశాల పరపతి సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ కొత్త తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్లు మ్యాకల స్వప్న, కందుల అనిత, వర్నే లావణ్య, మొలుగూరి చిరంజీవి, ఉపసర్పంచ్లు అందె రాకేష్, వెంగల రవి, రైతులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# కపిల్ విద్యా వారధి ఆధ్వర్యంలో విద్యార్థులకు అర్హత పరీక్ష

**కరీంనగర్ అర్బన్ మే 20 (జనంసాక్షి) :**

పదవ తరగతి పూర్తి చేసుకుని ఆర్థిక ఇబ్బందుల వల్ల పై చదువులకు దూరమవుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకునేందుకు కపిల్ విద్యా వారధి (సంక్షేమ ట్రస్ట్) ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో పదో తరగతిలో 520 కి పైన మార్కులు సాధించిన విద్యార్థులకు అర్హత పరీక్షను నిర్వహించారు. ఇట్టి అర్హత పరీక్షలకు గాను 19 జిల్లాల నుండి 917 మంది అప్లై చేసుకోగా వీరిలో 596 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కపిల్ విద్యా వారధి నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు 'కపిల్ విద్యా వారధి' ఆసరా , అండగా నిలవడానికి అర్హత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అర్హత పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులు పైచదువుల కోసం , జీవితంలో నిలదొక్కుకునే వరకు కపిల్ విద్యా వారధి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.





## భీమన్న ఆలయ హుండీ ఆదాయం రూ.83 లక్షలు

**వేములవాడ, మే 20 (జనంసాక్షి):**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం ఆలయ అధికారులు లెక్కించారు. గత 44 రోజుల కాలానికి గాను బుధవారం విప్పిన ఆరు హుండీల లెక్కింపు ద్వారా స్వామివారికి మొత్తం రూ.83,09,269/- నగదు ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నగదుతో పాటు భక్తులు స్వామివారికి మొక్కుబడిగా సమర్పించిన కానుకల్లో 23 గ్రాముల మిశ్రమ బంగారం, 3 కిలోల 900 గ్రాముల మిశ్రమ వెండి లభించినట్లు తెలిపారు. వేసవి సెలవులు, ప్రత్యేక పూజలు, శుభ ముహూర్తాల నేపథ్యంలో స్వామివారి దర్శనానికి భక్తుల రద్దీ విశేషంగా పెరిగిందని, దీంతో భక్తులు పెద్ద ఎత్తున కానుకలు సమర్పించారని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ దేవాదాయ శాఖ ఏసీ కార్యాలయ ప్రతినిధి రాజమౌళి పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా సాగింది. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీసు బందోబస్తుతో పాటు శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.




## ఆన్‌లైన్ మందుల అమ్మకాలకు వ్యతిరేకంగా ఫార్మసీల బంద్.. స్తంభించిన విక్రయాలు!

**వేములవాడ, మే 20 (జనంసాక్షి):**

ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా తెలంగాణ డ్రగ్గిస్ట్ అండ్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు వేములవాడ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఫార్మసీల యజమానులు పూర్తి మద్దతు ప్రకటించారు. బుధవారం ఉదయం నుంచే వేములవాడలోని మెడికల్ షాపులన్నింటినీ స్వచ్ఛందంగా మూసివేసి నిరసన తెలియజేశారు. కార్పొరేట్ ఆన్‌లైన్ సంస్థలు ఇస్తున్న భారీ డిస్కౌంట్ల వల్ల సంప్రదాయ మెడికల్ షాపుల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, దీనిపై ఆధారపడిన లక్షలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఫార్మసీల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించిన నకిలీ ప్రిస్క్రిప్షన్లతో ఆన్‌లైన్‌లో యాంటీబయాటిక్స్, మత్తు మందులు సులభంగా లభిస్తున్నాయని, ఇది ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పని వారు హెచ్చరిస్తున్నారు. కోవిడ్ సమయంలో తెచ్చిన తాత్కాలిక హోమ్ డెలివరీ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వేములవాడలో మెడికల్ షాపులన్నీ అకస్మాత్తుగా మూతబడటంతో స్థానిక ప్రజలు, సుదూర ప్రాంతాల నుండి వచ్చే రోగులు అత్యవసర మందులు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వాడే బీపీ, షుగర్ మందులతో పాటు అత్యవసర ఇంజెక్షన్ల కోసం వినియోగదారులు మెడికల్ షాపుల ముందు నిరాశతో చూస్తూ వెళ్లిపోయారు. ?మెడికల్ షాపులు బంద్ అయినప్పటికీ, అత్యవసర వైద్య సేవల కోసం వేములవాడలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలోని మెడికల్ షాపులతో పాటు కొన్ని ఎమర్జెన్సీ ఫార్మసీలు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులు ఈ ఫార్మసీలను ఆశ్రయించాలని కోరారు.

### ఆత్మ కమిటీ చైర్మన్‌గా ముస్కు ముకుంద రెడ్డి నియామకం

**వేములవాడ, మే 20 (జనంసాక్షి):**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ కమిటీ) నూతన కమిటీని నియమిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.వేములవాడ వేములవాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందిన ముస్కు ముకుంద రెడ్డితో పాటు,25 మంది కమిటీ సభ్యులగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఆత్మ కమిటీ గ్రామీణ రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను చేరవేయడం లక్ష్యంగా ఆత్మ కమిటీ సమర్థవంతంగా పనిచేస్తోంది. రైతులకు వ్యవసాయంలో నూతన టెక్నాలజీ, పంటల నిర్వహణ, నీటి వినియోగం, మార్కెటింగ్ విధానాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారు.కాగా నూతన ఆత్మ కమిటీ కి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## రైతులను ఇబ్బంది పెడితే మిల్లర్లపై కఠిన చర్యలు

**- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.. ఆందోళన చెందొద్దు**

**- రైస్ మిల్లుల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ**

**వేములవాడ, మే 20 (జనంసాక్షి) :**

రైతులను ఇబ్బంది పెడితే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ధాన్యంచివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం రైతులు ఆందోళన చెంద వద్దు అన్నారు.వేములవాడ పరిధిలోని మర్రిపల్లి రైస్ మిల్లులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ విధానాన్ని పరిశీలించిన ఆయన, రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, మిల్లర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అదనంగా లారీలు, వ్యాన్లను రప్పిస్తున్నామని, రైతులు కూడా తమ ట్రాక్టర్లను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మిల్లులతో పాటు మిగతా ధాన్యం నిల్వల కోసం జిల్లా కేంద్రంలోని అపారెల్ పార్క్ గోదాముల్లో దిగుమతికి ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోందని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ విప్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఆర్డీఓ

**వేములవాడ, మే 20 (జనంసాక్షి):**

వేములవాడ ఆర్డీవో గా బదిలీపై వచ్చిన కె.ఎస్. బి కుమారి బుధవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## మత్తు పదార్థాల విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు

**వేములవాడ, మే 20 (జనం సాక్షి):**



వేములవాడ పట్టణంలో కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం రోజున పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయం తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## వేములవాడలో రోడ్డు ప్రమాదం

**వేములవాడ, మే 20 (జనంసాక్షి)**



వేములవాడ పట్టణంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. జగిత్యాల బస్టాండ్ సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద ఆర్టీసీ బస్సు, అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాద తీవ్రతకు గూడ్స్ వాహనం ఒక్కసారిగా రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌పైకి ఎగిరిపడింది. ?ఈ ఘటనలో వాహనాల్లో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పదవ తరగతి మండల టాపర్ లను ఘనంగా సన్మానించిన పాలకవర్గం

**కమ్మర్పల్లి మే 20(జనంసాక్షి)**
మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల టాపర్ గా నిలిచిన సిరిగిరి శాలిని 568 మార్కులు, కృష్ణ శ్రీ 517 మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం రోజున గ్రామ సర్పంచ్ ఏనుగుందుల శైలేందర్,గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలేందర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన విద్యార్థులు మండల టాపర్గా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వారిని అభినందిస్తూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పుట్టిన ఊరుకు చదివిన పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తక్కూరి శేఖర్ కార్యదర్శి నవీన్ గౌడ్ వార్డ్ మేంబర్స్ కొమ్ముల సంతోష్,ఆవిరి సురేష్,అజయ్ గౌడ్,రాకేష్,షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.





## రావుట్ల గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

### డ్రైనేజీ, చెరువు కట్ట మరమ్మత్తుల పనులకు ఘన ప్రారంభం

**సిరికొండ మే 20 ( జనం సాక్షి ):**
సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. 15వ ఫైనాన్స్ నిధులతో 5 వ వార్డ్ లో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణం మరియు చెరువు కట్ట మరమ్మత్తుల పనులను స్థానిక సర్పంచ్ కోడిగేలా రాజ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోడిగేలా రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, చెరువు కట్టను పటిష్టం చేసే పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ ప్రజలకు ఉపయోగపడే పనులను ప్రాధాన్యతగా అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వి.డి.సి చైర్మన్ నత్తి భూమయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలు అభివృద్ధి పనులు ప్రారంభించినందుకు సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.



# రాయికల్‌లో బంద్ సక్సెస్

### రాయికల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులు

**రాయికల్ జనం సాక్షి:**
ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు నియంత్రించాలని, కార్పోరేట్ సంస్థల డిస్కౌంట్ విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తటపెట్టిన బంద్ విజయవంతం అయింది. రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీచౌక్, శివాజీ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి దుకాణాలు మూసివేయించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గరిపల్లి శ్రీనివాస్, సభ్యులు శ్రీనివాస్, ఇమ్రాన్ హసం, విశ్వనాథం, రాంకిశోర్, రమేశ్, నాగమల్ల శ్రీకర్, నర్సయ్య, హన్మంతు పాల్గొన్నారు.

# తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

**కామారెడ్డి ప్రతినిధి, మే 20 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆదిత్య హాస్పిటల్లో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి, ఆదిత్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అజయ్ పేరాల లు విడుదల చేయడం జరిగింది.యువత ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆదిత్య హాస్పిటల్ వారి సహకారంతో తలసేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,దానికి సహకరిస్తున్న వైద్యశాల నిర్వాహకులు చిలువేరి మారుతి, డాక్టర్ అజయ్ పేరాల కు ఐవిఎఫ్, కామారెడ్డి రక్త దాతల సమూహం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదానంలో పాల్గొని రక్తదానం చేసే మొదటి వందమంది రక్తదాతలకు హెల్మెట్లను,ప్రశంస పత్రాలను,కీ చైన్ లను అందజేయడం జరుగుతుందని మరిన్ని వివరాలకు 9492874006,9885707042 కు సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్,ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్, సలహాదారులు మందుల రామచంద్రం లు పాల్గొన్నారు.



## జన గణనను పరిశీలించిన తహశిల్దార్

**పెద్ద కొడప్గల్ మే 20 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన జన గణనను తహశీల్దార్ (చార్జ్ ఆఫీసర్) రాజశేఖర్ పరిశీలించారు. జన గణన స్థితిని ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా పకడ్బందీగా జన గణన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ఓ (ఛార్జ్ క్లర్క్) సాయిలు, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది ఉన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**పెద్ద కొడప్గల్ మే 20 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో బుధవారం జొన్న కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం సూచించిన మాదిరిగా జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 3,699 రూపాయలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

**ఆర్మూర్,మే 20 ( జనంసాక్షి):** వేల్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టిన రంగు అనిల్ గౌడ్ ను మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో పూలమాల తో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రంగు అనిల్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం ప్రతి గ్రామంలో,ప్రతి బూత్ లో కమిటీ వేసి కార్యకర్తలకు అండగా ఉంటాను ప్రజా సమస్యలు రైతు కూలీ మహిళ యువత సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పోరాడతాను సీనియర్లు సలహాలు తీసుకుంటామన్నారు.యువకుల అవకాశం ఇస్తూ అందరిని కలుపుకుని గ్రూపులు కాదు..కాంగ్రెస్ ఒక్కటే గ్రూపు అని పేర్కొన్నారు.. అనంతరం తెలంగాణ ట్రిబ్యునల్ నెంబర్ భాషా వేణుగోపాల్ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రంగు అనిల్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్ ఫారుక్

**ముస్తాబాద్ మే 20 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం బదనకల్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్ ఫారుక్ మాట్లాడుతూ రైతులు సమయపాలన పాటించాలి ప్రతి రైతు వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుంది. మండలంలో కొనుగోలు కేంద్రాల్లో వడ్ల రాశులను పూర్తి అయిన తర్వాతనే కొనుగోలు సెంట్రల్ బంద్ అవుతాయి అప్పటిదాకా కొనుగోలు చేయడం జరుగుతుంది ఎవరి మాటలు నమ్మొద్దు ప్రభుత్వం రైస్ మిల్ కు తరలించడం జరుగుతుంది ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తాం అన్నారు. ఆయన వెంట ఆర్ఐ రఘు, గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, అమాలీలు గ్రామస్తులు రైతులు ఉన్నారు.



## ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**బోధన్, మే 20 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బోధన్ నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమారిని ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపికిషన్, మరియు మాజీ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్ ధర్మపురి, మాజీ ఫ్లోర్ లీడర్ వినోద్ చిన్న, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, హన్మాండ్లు చారి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతం గౌడ్, పేర్క వెంకటేష్, చరణ్ చింటూ, దుర్గాప్రసాద్, కన్నె శ్రీనివాస్ పాల్గొన్నారు.





## బొమ్మ శ్రీ రామును ఘనంగా సన్మానించిన మండల మున్నూరు కాపు సంఘము

**ఇల్లంతకుంట మే 20(జనంసాక్షి )**
మున్నూరు కాపు ఆపద్బంధు, మాజీ ఎమ్మెల్యే శ్రీ బొమ్మ వెంకన్న కుమారుడు శ్రీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా మండల మున్నూరు కాపు సంఘ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,శ్రీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నాయకత్వంలో మున్నూరు కాపు సమాజ అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ శ్రీ చల్ల నారాయణ పటేల్ మాజీ ఎంపీటీసీ శ్రీ యాస తిరుపతి పటేల్ సర్పంచ్ శ్రీ నాయిని నవీన్ పటేల్ మున్నూరు కాపు మండల ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరి శ్రీనివాస్ పటేల్ మున్నూరు కాపు మండల ప్రచార కార్యదర్శి శ్రీ బత్తుల స్వామి పటేల్ పాల్గొన్నారు.

## సగం లేట్ స్టిక్కర్ నిబంధన జాడేయలేదు

**ముస్తాబాద్ మే 20( జనం సాక్షి)**





ఇప్పుడు చూసిన అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తారు. లైసెన్సు ,ఆర్ సి ఇన్సూరెన్స్, ఏ వాహనానికి లైట్లు ఏ విధంగా ఉన్నాయని పరిశీలించే అధికారులు మాత్రం లేరు. ఎల్ఈడి లైట్ వలన ప్రమాదాలు ఇప్పుడు కూడా అధికారులు చెప్పలేరు. ప్రమాదాలను అరికట్టలేరు. ఫోటోలు కొట్టుడు పైను వేసుడు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునె జాగ్రత్తలు మాత్రం తీసుకోలే కళ్ళు పోతున్నాయి. నరకంగా మారిన రాత్రి ప్రయాణం.ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు.సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు
రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల .ఎల్ ఈ డ లైట్స్ వల్ల కళ్లు కనిపించ కుండపోతున్నాయి కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక.కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న . ఎల్ డి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అల్ ఇండియా కెమిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు ఇల్లంతకుంటలో మెడికల్ షాప్ బంద్ విజయవంతం

**ఇల్లంతకుంట మే 20(జనంసాక్షి )**
ఆన్లైన్ లో మెడికల్ షాప్ లకు సంబంధించిన మందులను, ఔషధాలను విక్రయించడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కెమిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటుగా, పలు గ్రామాలలో స్వచ్ఛందంగా మెడికల్ షాపులను మూసివేశారు. ఆల్ ఇండియా కెమిస్ట్ అసోసియేషన్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు సామ జలపతి రెడ్డి ఆధ్వర్యంలో, మెడికల్ షాప్ నిర్వాహకులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలపతి రెడ్డి మాట్లాడుతూ ఆన్ లైన్ అమ్మకాల్లో చాలా వరకు మోసాలు ఉన్నాయని. నాణ్యమైన మందులు విక్రయించకుండా, నకిలీ మందులు విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. నిత్యం ప్రజలకు 24 గంటల సేవలు అందించే మెడికల్ షాప్ నిర్వాహకులపై, ఆన్ లైన్ కార్పొరేట్ వ్యవస్థ గుది బండను విధిస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. మొత్తం మండలంలో 28మెడికల్ షాపులు మూసివేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ నిర్వాహకులు కాసారపు హరీష్, ఏనుగు నవీన్, దుద్దెడ రాజు, భూంపెల్లి రవీందర్ రెడ్డి, రెడ్డి మహేందర్ రెడ్డి, దాసరి ప్రశాంత్, సామ ప్రభాకర్ రెడ్డి,




## ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వెల్జిపురం సర్పంచ్ నాయిని నవీన్ కుమార్

**ఇల్లంతకుంట మే 20(జనంసాక్షి)**
వెల్జిపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలొ సర్పంచ్ శ్రీ నాయిని నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మన ప్రధాన లక్ష్యామని . కంటి చూపు సమస్యతో బాధపడుతున్న పేద ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామంలో మరిన్ని నిర్వహిస్తాం అని తెలిపారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి ఉన్నత వైద్యానికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## క్రీడాకారులకు ట్రాక్‌సూట్స్ అందజేత

### ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం : డాక్టర్ డి. రఘురామన్

**కరీంనగర్ టౌన్, మే 20, ( జనంసాక్షి)**
ప్రతిభావంతులైన క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని స్థానిక సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ దారం రఘురామన్ తెలిపారు. బుధవారం ఉదయం కరీంనగర్ బోయవాడలో దారం సుశీల ట్రస్ట్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఉమ్మడి జిల్లా నుంచి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన అథ్లెట్లకు ట్రాక్‌సూట్స్ అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘురామన్ మాట్లాడుతూ, ఎలాంటి క్రీడా నేపథ్యం లేని కుటుంబాల నుంచి వచ్చిన యువ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమన్నారు. ఇలాంటి మెరికాలాంటి అథ్లెట్లను తీర్చిదిద్దడంలో కృషి చేసిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సుమన్ కళ్యాణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. రాజగోపాల్ చారి, కోచ్‌లు కిరణ్ కుమార్, ఐశ్వర్య గిలానిలను కూడా సన్మానించి అభినందించారు.ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన కొడారి కొమరయ్య జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనగా, కరీంనగర్‌కు చెందిన మొగిలి వినయ్ ఎనిమిది సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడని తెలిపారు. అలాగే కాటారానికి చెందిన మాలపతి జూనియర్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ క్రీడాకారులు మరింత మెరుగ్గా రాణించి ఉమ్మడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ రఘురామన్ ఆకాంక్షించారు.



## కాచారం గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి ప్రక్రియ పూర్తి

ఉమ్మడి మేడిపల్లి, మే 20 (జనంసాక్షి):
కాచారం గ్రామ ప్రజల దీర్ఘకాలిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి దోహదపడనున్న ప్రతిష్టాత్మక సబ్‌స్టేషన్ నిర్మాణ పనుల్లో కీలక ముందడుగు పడింది. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 381లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన ల్యాండ్ పొజిషన్ సర్టిఫికేట్ ను ఎమ్మార్వో గారు ఎలక్ట్రికల్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఇ) అధికారికంగా అందజేశారు. అనంతరం సంబంధిత స్థల హద్దులను కూడా అధికారికంగా నిర్ధారించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆమోదించిన తీర్మానాన్ని గ్రామస్తుల సమక్షంలో ఎలక్ట్రికల్ ఏఇ అందించడం జరిగింది. దీంతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన పరిపాలనా ప్రక్రియ మరింత వేగవంతం కానుంది.గ్రామంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు లో వోల్టేజ్, తరచూ జరిగే విద్యుత్ అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రైతులకు, గృహ వినియోగదారులకు మరియు గ్రామ అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగకరంగా నిలవనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధి కోసం యువత, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు సమిష్టిగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ కుల సంఘ పెద్ద మనుషులు , యువత, గ్రామస్తులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మన్నెగూడం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**ఉమ్మడి మేడిపల్లి,మే 20 (జనంసాక్షి):**



పొలాస శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ సమన్వయము తో మన్నెగూడం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరింగింది. కార్యక్రమం లో రైతులకు పంట అవశేషాలు లాభాలు ఒకాల్చడం వల్ల కలిగే నష్టాలు లోతు దుక్కులు లాభాలుపంట మార్పిడి సన్న రకాల సాగు విత్తనాలు,,రసీదులుపంటల యాజమాన్యం ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు విత్తన శుద్ధి యూరియా బుకింగ్ అప్ అంతర పంటలు ఆయిల్ ఫామ్ ఇతర అంశాల మీద రైతులకు శాస్త్రవేత్తలు శ్రీనివాస్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి. బి. సురేందర్ నాయక్ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లో గ్రామ సర్పంచ్ సుప్రియ హరీష్ రెడ్డి , ఏఎంసీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డి రైతులు ,పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి

**ముస్తాబాద్ మే 20 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర గుడి దగ్గర ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కృష్ణ సింధూర నేత్ర వైద్య కేంద్రం ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి కంటి చూపు ముఖ్యం చూపులేంది ఎక్కడికి వెళ్ళలేం. కంటి చూపును జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత మనపై ఉంది. కంటి పరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యానికి మంచిది. అందుకే ముస్తాబాద్ పట్టణంలో ఎల్.వీ ప్రసాద్ నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వి వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, వార్డు సభ్యులు రంజాన్ నరేష్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతంగా కపిల్ విద్యా వారధి స్కాలర్‌షిప్ అర్హత పరీక్ష

**కరీంనగర్ టౌన్, మే 20, ( జనం సాక్షి)**



కపిల్ విద్యా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కపిల్ విద్యా వారధి స్కాలర్‌షిప్ అర్హత పరీక్ష విజయవంతంగా నిర్వహించబడింది. 2025–26 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 520కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈ పరీక్షను నిర్వహించారు. సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహక సభ్యులు బల్మూరి కరుణాకర్ రావు, అప్పిడి రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని 19 జిల్లాలకు చెందిన విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు 595 మంది హాజరయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కపిల్ విద్యావారధి సంస్థ వారు విద్యార్థులు కోరుకున్న రంగంలో స్థిరపడే వరకు ఉచిత భోజనం, వసతి మరియు కాలేజీ ఫీజులను భరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వాహకులు సంగోజు సత్యనారాయణ చారి, నంది శ్రీనివాస్, కూర రమేశ్, గీకురు శ్రీనివాస్, శిశు మందిర్ కార్యదర్శి కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, శ్రీరామోజు సుభాష్, వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.

### అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఓసీపీలలో

# పని వేళలు మార్చండి

గోదావరిఖని, జనంసాక్షి:

వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా.. నిబంధనలకు అనుగుణంగా ఓసిపిలలో ప్రతి షిఫ్ట్ పనివేళల్లో మార్పులు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి కుమారస్వామి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారమైన సింగరేణి జాతీయ సంపద బొగ్గును వెలికి తీసే క్రమంలో కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం తక్షణమే పనివేళలా మార్పుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని షిఫ్ట్ సమయాలలో మార్పు చేసి కార్మికుల ఆరోగ్యాలను కాపాడాలని పేర్కొన్నారు. వేసవికాలంలో కార్మికులకు ఇచ్చే మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయాలన్నారు. అలాగే షిఫ్టు సమయాలకు సంబంధించిన మార్పు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు పని వేళల మార్పిడికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

### బండి సంజయ్ మంత్రి పదవిలో

## ఉంటే కేసు విచారణ ఎలా సాధ్యం?

**కరీంనగర్ టౌన్, మే 20 ( జనం సాక్షి )**




మైనర్ బాలికపై వేధింపులు, అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ కేసులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పదవిలో కొనసాగుతుండగా నిష్పక్షపాత విచారణ ఎలా జరుగుతుందని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ప్రశ్నించారు. అధికారంలో ఉన్న వ్యక్తుల కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణల విషయంలో పోలీసులు, ప్రభుత్వం ఒక విధంగా వ్యవహరిస్తే, సామాన్యులపై మరో విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. సామాన్యుడు ఇలాంటి నేరానికి పాల్పడితే వెంటనే పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటారని, కానీ కేంద్ర మంత్రిపుత్రుడి విషయంలో మాత్రం విచారణ ఆలస్యం అవుతుందని అన్నారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ తొమ్మిది రోజుల పాటు పోలీసులకు దొరకకుండా ఉండటానికి ఎవరి సహకారం ఉందని ప్రశ్నించారు. నిర్దోషి అయితే కోర్టు ముందు లొంగిపోయి విచారణను ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. సామాన్య ప్రజల పిల్లలు నేరాల్లో ఆరోపణలు ఎదుర్కొంటే వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఒత్తిడి తీసుకువచ్చే పోలీసులు, బండి సంజయ్ కుమారుడి విషయంలో ఎందుకు అదే విధానాన్ని అనుసరించలేదని ఆయన నిలదీశారు. బండి సాయి భగీరథ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని చెబుతున్నప్పటికీ, అందులోని సిమ్ కార్డు మాయం అయిందని చెప్పడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్నంతకాలం బాధితురాలికి న్యాయం జరగదని, కేసు విచారణపై ప్రభావం పడే అవకాశం ఉందని గుడికందుల సత్యం అభిప్రాయపడ్డారు. అందువల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే బండి సంజయ్ కుమార్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి:**

భారత జాతీయ కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డులు పొందిన ఐఎన్‌టీయూసీ నాయకులు టైసన్ శ్రీను, వడ్డెపల్లి దాసును బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక జనక్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక హక్కుల కోసం కృషి చేస్తున్న నాయకులను సన్మానించారు. సింగరేణి ప్రాంతానికి చెందిన కార్మిక ప్రతినిధులకు శ్రమశక్తి అవార్డులు రావడం పట్ల జనక్‌ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జనక్‌ప్రసాద్ ఐఎన్‌టీయూసీ సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. కార్మిక సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో మరిన్ని గుర్తింపులు, అవార్డులు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కార్మికుల వైద్య సదుపాయాలు, మెడికల్ బోర్డు కొనసాగింపు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై కూడా ఐఎన్‌టీయూసీ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సింగరేణి సంస్థలో కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అనేక సమస్యలు పరిష్కార దిశగా ఉన్నాయని తెలిపారు. కొత్త గనుల ప్రారంభం, ఉద్యోగ అవకాశాల కల్పన, కార్మిక కుటుంబాలకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ, అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణిలో ఐఎన్‌టీయూసీ కార్యకలాపాలు, కార్మిక సమస్యలపై జనక్‌ప్రసాద్ పలుమార్లు స్పందిస్తూ కార్మిక సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని గతంలో కూడా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి, జాయింట్ జనరల్ సెక్రటరీ గద్దం కృష్ణ, కేంద్ర కమిటీ నాయకులు నీరటి సాగర్, మంద రమేష్, పుట్ట రమేష్,బ్రాంచ్ కార్యదర్శులు గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు అనిల్, పిట్ సెక్రటరీలు అంజనేయులు, కంకల రమేష్, గాదె సంపత్, జబ్బార్, పూసల శ్రీనివాస్, ఖాదర్, పోరండ్ల మురళి, ఆర్జీ–1 ఉపాధ్యక్షులు కచ్చ కాయల సదానందం, ఏరియా ఆసుపత్రి పిట్ సెక్రటరీ కుమార్, ఎలుక పెల్లి ఆంజనేయులు, బైన బాపు, తిరుపతిగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**మెట్ పల్లి, బుధవారం 20 (జనంసాక్షి)**

బుధవారం రోజున రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని వెల్లుల్ల లో నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.వై . స్వాతి పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్లో ఉన్న వరి రకాల సాగు పై,తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, నిర్దేశించిన పురుగు, తెగుళ్ళ, కలుపు మందుల వాడకం లో, సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం ,అలాగే వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటం వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది. అదే విధంగా బి శ్రీలక్ష్మి వాతావరణం ఆప్ గురించి, వాతావరణ బులెటిన్స్ గురించి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎ. మమత గారు వ్యవసాయ శాఖ చేయు కార్యక్రమల గురించి మరియు యూరియా యాప్ గురించి, వచ్చే వానాకాలంలో తప్పనిసరిగా సన్నరకాలను సాగు చేయాలనీ రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# హౌసింగ్ బోర్డ్ వరద కాలువ సమస్య పరిష్కరించండి

### ప్రణవ్ ను కోరిన 6 వార్డు (హౌసింగ్ బోర్డ్) బిజెపి అధ్యక్షులు ఎండి జాహిద నసీరుద్దీన్..

**జమ్మికుంట,మే(జనంసాక్షి):**

జమ్మికుంట పట్టణంలోని 6వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద కాలువ నిర్మాణం చేయకపోవడం వలన వర్షాకాలంలో హౌసింగ్ బోర్డ్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలు పడితే చాలు కాలనీవాసులు భయం భయంగా బతికే పరిస్థితి ఉందని,వరద కాలువ లేకపోవడం వలన వర్షాలు పడితే ఇండ్లలోకి నీరు చేరి నిత్యవసర వస్తువులు పూర్తిగా పాడైపోతున్నాయని బిజెపి 6 వార్డు (హౌసింగ్ బోర్డ్ కాలనీ)అధ్యక్షులు ఎండి జాహిద నసీరుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండి జాహిద నసీరుద్దీన్ మాట్లాడుతూ కాలనీలో వరదలు వస్తే చాలు కట్టుబట్టలతో ఇండ్ల నుండి బయటకు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వర్షాలు వచ్చిన ప్రతిసారి ప్రజా ప్రతినిధులు, అధికారులు వరద కాలువ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి వెళ్తున్నారని, అధికారులు పనులు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆవేదన




వ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డ్ ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ పనులకు నిధులు మంజూరు చేయించాలని, అలాగే పనులు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులకు సూచనలు చేయాలని ప్రణవ్ ను కోరామని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.



## దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మోటరైజ్డ్ ట్రై-సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 20 మంది లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.ఉచిత వాహనాల పంపిణీ ద్వారా దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి, స్వావలంబనకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే దిశగా నిరంతరం కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఇతరులు పాల్గొన్నారు.

# ఈఏపీసెట్‌లో కృష్ణవేణి వికాస్ విజయభేరి

- అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ విభాగాల్లో మెరుగైన ర్యాంకులు
- కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్




**గోదావరిఖని, జనంసాక్షి:**
టీజీ ఈఏపీసెట్-2026 ఫలితాల్లో గోదావరిఖనికి చెందిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధించారు. విద్యార్థుల విజయాలతో కళాశాల మరోసారి తన ప్రతిష్ఠను చాటుకుంది.అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో ఎం.సాత్విక 4585 ర్యాంకు సాధించగా,మెహక్ ఫాతిమున్నిసా 21396 ర్యాంకు పొందింది.ఇంజనీరింగ్ విభాగంలో మహమ్మద్ అజీజ్ 23183, జి.సాయిహర్షిత్ 23675, సిహెచ్. వర్షిత్ 23900 ర్యాంకులు సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన అకాడమిక్ షెడ్యూల్, నిత్యనూతన అప్డేట్ స్టడీ మెటీరియల్, వారాంతపు పరీక్షలు, ప్రత్యేక శిక్షణ తరగతులే ఈ విజయాలకు ప్రధాన కారణమన్నారు.ఇంటర్మీడియట్ విద్యతో పాటు ప్రారంభం నుంచే ఈఏపీసెట్ కోచింగ్ అందించడం వల్ల విద్యార్థుల్లో పోటీ ధోరణి పెరిగిందని తెలిపారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా ఉన్నత స్థాయి విద్య అందిస్తూ కృష్ణవేణి వికాస్ విద్యాసంస్థలు విశ్వసనీయతను నిలబెట్టుకుంటు న్నాయని పేర్కొన్నారు.అధ్యాపకుల సమర్థ బోధన, ప్రత్యేక తరగతులు,సగటు విద్యార్థులపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ఫలితంగానే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధ్యమయ్యాయని ప్రిన్సిపల్ ఎం.వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు నాగండ్ల జమున, రవికుమార్,వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావు, ఫిజిక్స్ లెక్చరర్ శ్రీనివాస్, కెమిస్ట్రీ మురళి, మ్యాథ్స్ సుధాకర్, నరేందర్, బోటనీ లెక్చరర్ అనూష, జువాలజీ లెక్చరర్ ప్రవంతి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## జీడీకే.2ఎ గనిలో మల్టి డిపార్ట్‌మెంటల్ సమావేశం..

- గనులు..వాటి పనితీరు..బొగ్గు ఉత్పత్తి..ఉత్పాదకతపై చర్చ..
- అధికారులు, ఉద్యోగులు రక్షణ ప్రతిజ్ఞ..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించడమే ధ్యేయంగా సంస్థ చైర్మన్, ఆర్జీ.1 జీఎం లలిత్‌కుమార్ ఆదేశానుసారం బుధవారం జీడీకే.2ఏ గని ఆవరణలో మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమన్వయ సమావేశం మొదటి బదిలీ..రెండవ బదిలీలలో నిర్వహించారు.ఈ సమావేశంలో సంస్థ సాధించిన ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, గనుల్లో భద్రతా ప్రమాణాలు, ఈ ఆర్థిక సంవత్సరపు (2026-27) ప్రణాళికలు, కంపెనీ ఎదుర్కొంటున్న మార్కెట్ సవాళ్లపై ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు.మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు,వాటి పని తీరు గురించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా సాధించడానికి ప్రణాళికల గురించి వివరించారు.ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ-1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు.అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో ఏఐటియుసి గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎజియం (ఐఇడి) ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్,ఏజంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, అధికారులు రాజన్న,బహ్మాజీరావు, స్టాటుటరి మేనేజర్ రమేష్, సియంఒఏఐ ప్రధాన కార్యదర్శి కోలా మల్లేష్, గని యాక్టింగ్ మేనేజర్ జాన్సన్, పిట్ సెక్రటరి కారంపురి వెంకన్న, సేఫ్టీ ఆఫీసర్ దొంత వేంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలను నిరసిస్తూ..

- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్ల-కార్డ్స్‌తో ఆందోళన..

**గోదావరిఖని, జనంసాక్షి:**
మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్ల-కార్డ్స్‌తో నిరసన కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ.నరేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచబోమని చెప్పారని తెలిపారు.అందుకు విరుద్ధంగా ఐదు రోజుల్లోనే రెండుసార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువులు ధరలు అమాంతం పెరిగిపోతూ సామాన్య ప్రజలపై




మోయలేని భారం పడుతుందని పేర్కొన్నారు.పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.వెంకన్న, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి.అశోక్, జి.మల్లేశం, ఐ.రాజేశం, పిఓడబ్ల్యు నాయకురాలు డి.బుచ్చమ్మ, ప్రజా సంఘాల నాయకులు లింగయ్య, దుర్గయ్య, ఐలయ్య, మల్లికార్జున్, ప్రేమ్‌కుమార్, కవిత, ఆర్.లక్ష్మి, పి.సుగుణ, ఎం.రమ, వినోద, మంజుల, 50 మంది పార్టీ ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 'ఖని'లో మెడికల్ షాప్‌ల బంద్ విజయవంతం..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఆన్‌లైన్‌లో ఫార్మసీల అమ్మకాలను వ్యతిరేకిస్తూ..ఫార్మసీ వ్యాపార రంగాల పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణాల బంద్ బుధవారం కొనసాగింది.ఈ బంద్ ప్రభావంతో పెద్దపల్లి జిల్లాలో సుమారు 650కి పైగా, గోదావరిఖనిలో 200 పైగా మెడికల్ షాప్‌లు మూతపడ్డాయి. పెద్దపల్లి జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కజాంపురం రాజేందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని మెడికల్ షాప్‌ల నిర్వాహకులు నిరసన వ్యక్తం చేస్తూ భారీగా ర్యాలీ చేపట్టారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాల వల్ల మెడికల్ షాపుల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, దీనిపై ఆధారపడిన కోట్లాది మంది జీవనో పాధి ప్రమాదంలో పడిందని పెద్దపల్లి జిల్లా మెడికల్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి కజాంపురం రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఫిజికల్ వెరిఫికేషన్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు.కొందరు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించిన నకిలీ ప్రిస్క్రిప్షన్లతో యాంటీ బయాటిక్స్, మత్తు కలిగించే మందులను సులభంగా పొందుతు న్నారని, ఇది ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పని పేర్కొన్నారు. కార్పొరేట్ ఆన్‌లైన్ సంస్థలు మందులపై భారీగా డిస్కౌంట్లు ఇస్తూ మార్కెట్‌ను శాసిస్తున్నాయని, దీనివల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చిన్న మెడికల్ షాపుల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కోవిడ్-19 సమయంలో మందుల హోమ్ డెలివరీ కోసం కేంద్ర ప్రభుత్వం తాత్కాలి కంగా తెచ్చిన అత్యవసర నోటిఫికేషన్లను (జీఎస్ఆర్-220(ఈ), జీఎస్ఆర్-817(ఈ) ఇప్పటికీ కొనసాగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.ఆ నిబంధనలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కోశాధికారి పోలు సతీష్, పట్టణ కోశాధికారి పిట్టల శ్రీనివాస్, సీనియర్ సభ్యులు ఎన్.కరుణాకర్‌రెడ్డి, విష్ణుమూర్తి, కోటగిరి వాసు, సంతోష్, అశోక్, మార్గాచారి, రాజేందర్, సత్యనారాయణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ సింగరేణి, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇతర ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల త్వరితపరిష్కారం,మౌలిక వసతుల మెరుగుదల లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, తాగునీటి సరఫరా వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సౌకర్యాలు, ప్రజలకు అవసరమైన ఇతర ప్రాథమిక వసతులపై అధికారులతో ఎమ్మెల్యే విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.



ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా ప్రతిశాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి, సౌకర్యాలు, పరిపాలనలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ తెలిపారు.



## సుల్తానాబాద్‌లో లారీకి అకస్మాత్తుగా మంటలు,క్యాబిన్ దగ్ధం

**సుల్తానాబాద్,మే 20(జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని రైస్ మిల్లుల సమీపంలో మట్టి లోడ్‌తో వెళ్తున్న ఓ లారీలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. కొదురుపాక నుంచి కట్నపల్లి వైపు వెళ్తున్న లాసుల్తానాబాద్ వైప్ సమీపానికి చేరుకోగానే తీవ్ర ఎండల ప్రభావంతో ఇంజన్ అధిక వేడికి గురై ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు సమాచారం. మంటలను గమనించిన డ్రైవర్, క్లీనర్ అప్రమత్తమై వెంటనే లారీ నుంచి దూకి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో లారీ క్యాబిన్ పూర్తిగా దగ్ధమైంది. సమీపంలోని రైస్ మిల్లుల కార్మికులు మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించినప్పటికీ, ఎండ తీవ్రతతో అగ్నిజ్వాలలు ఎగిసిపడటంతో పరిస్థితి అదుపులోకి రావడం కష్టంగా మారింది. మంటల వేడి కారణంగా సహాయక చర్యల్లో పాల్గొన్న వారు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం రహదారిపై నిలిచిన లారీని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## జనగణనలో కులగణన చేయాలి

### రాష్ట్ర బిసి నాయకుడు పొలాస నరేందర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 20 (జనంసాక్షి)**



భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టుతున్న కులగణన కార్యక్రమాన్ని బీసీ సాధికారిత సంఘం స్వాగతిస్తుందని,కేంద్ర ప్రభుత్వం చేపట్టుతున్న జనగనణలో కులగణన కచ్చితంగా చేపట్టాలని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ బుధవారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీసీలకు సామాజిక న్యాయం అందాలంటే,కులాల వారీగా బీసీల జనాభా లెక్కలు తెలాలన్న, బీసీలకు రాజ్యాంగ బద్ద హక్కులు రాజకీయంగా, విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో,క్రీడల్లో సంక్షేమంలో సముచిత వాట,– కోట కొరకు జనగణనలో కులగణన కచ్చితంగా జరగాల్సిందేనన్నారు. జనాభాలో మెజారిటీ గా ఉన్న బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కే కుట్రలు చేయవద్దన్నారు. జనగనణలో కులగణన చేపట్టుటకు అభ్యంతరమేందుకని,బీసీల లెక్కలు ఇప్పుడు కాకుంటే మరెప్పుడు కావని,బీసీల లెక్కలు ఎప్పటికీ తెలవని,బీసీల పట్ల వివక్ష చూపక ప్రజాస్వామ్యంలో మెజార్టీ ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వాలు గౌరవించాలన్నారు. బీసీల జనాభా వారి సామాజిక,ఆర్థిక స్థితి గతులపై కచ్చితమైన డేటా లేకుండా బీసీలకు సంక్షేమ విధానాలు సక్రమంగా అమలు కావని కనుక జనగణన కార్యక్రమంలో కులగణనతో పాటు కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలన్నారు. చట్ట సభల్లో మహిళలకు కల్పించనున్న 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సగం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. చట్ట సభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులకు సన్మానం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 20 (జనంసాక్షి).**



రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల నియామకం చేసిన వేములవాడ పట్టణ అధ్యక్షులు,కౌన్సిలర్ తూం మధు,అర్బన్ మండల అధ్యక్షులు వంగ పర్శరాం గౌడ్,రూరల్ మండల అధ్యక్షులను సోయినేని కరుణకర్ బుధవారము పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట లహరి– రాజేష్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున సంక్షేమ పథకాలు ప్రజల్లోకి నూతన అధ్యక్షుల ఆధ్వర్యంలో తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విప్ నాయకత్వంలో వేములవాడ పట్టణాన్ని,అర్బన్,రూరల్ మండలాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటామన్నారు.

## రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

### ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్‌గౌడ్..

**అంతర్గాం, జనంసాక్షి:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా రామగుండంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీని తన



కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే రామగుండంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు, వృత్తివిద్య కోర్సులు, ఉద్యోగం,స్వయం ఉపాధి, వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో, ఎన్ని గంటలు పని చేశారో, ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలు,ఆన్‌లైన్ ఆర్డర్స్,ప్లాట్ఫారం వర్కర్స్, గిగ్గు వర్కర్స్ జొమాటో,స్విగ్గి,రాపిడో,ఓలా,ఉబర్ వంటి ఆన్‌లైన్ ఆర్డర్స్‌లో పనిచేసేటువంటి వ్యక్తుల విషయాలను నమోదు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిదురాల నాగరాజ్ , మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మహేందర్, మున్సిపల్ బిల్ కలెక్టర్ శ్రావణ్,మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది,అధ్యక్షురాలు పర్స రజిత, ఆర్పీ ఠాకూర్ నాగరాణి,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు దారుణం..

### - కాంగ్రెస్ నాయకులు సుతారి లక్ష్మన్‌బాబు, మంథెన వెంకటేష్

**గోదావరిఖని, జనంసాక్షి:**
వెస్ట్ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం దారుణమని టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకులు సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



మంథేన వెంకటేష్ విమర్శించారు. దేశంలో కరోనా ప్రభావంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇంధన ధరల పెంపు ప్రజలపై మరింత భారాన్ని మోపుతోందని వారు అన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ధరలు పెంచకుండా, అనంతరం పెంచడం బీజేపీ ఓట్ల రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు అధికమై నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పెట్రోల్, డీజిల్ ధరలు రూ.50 నుంచి రూ.70లోపే ఉండేవని, కానీ ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినా దేశంలో మాత్రం ఇంధన ధరలను పెంచుతున్నారని విమర్శించారు. అలాగే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో కూడా పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మెడికల్ మాఫీయా-ఆన్ లైన్ ఫార్మసిల అమ్మకాలను వ్యతిరేకిస్తూ బంద్

**ఎలిగేడు,మే 20(జనంసాక్షి) :**



బుధవారము రోజున ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు మండలం లో ఉన్న మెడికల్ షాపుల యజమానులు పూర్తి స్థాయిలో బంద్ పాటించారు. రోజు రోజుకు పెరుగుతున్న మెడికల్ మాఫీయా,ఆన్ లైన్ లో ఫార్మసిల అమ్మకాలను వ్యతిరేకిస్తూ బందును పాటిస్తున్నట్లు మెడికల్ షాపు వ్యాపారులు తెలిపారు. అన్ లైన్ అమ్మకాలతో మెడికల్ వ్యాపారులు నష్టపోతూ జీవనోపాధి కోల్పోతున్నట్లు ఆవేధన వ్యక్తం చేశారు. మెడికల్ మాఫియాను ఆపాలి అంటూ మెడికల్ వ్యాపారులు ప్రభుత్యాన్ని కోరారు.

## డాక్టర్ హన్మంత రావు ఇక లేరు

**ఎలిగేడు,మే 20(జనంసాక్షి) :**



గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రములో స్థానికంగా ఉండి మండల ప్రజలకు పలు రకాల వైద్య సేవలు అందించిన డాక్టర్ చెన్నమ నేని హన్మంత రావు(85) బుధవారము రాత్రి ఆయన స్వగృహం బోరుబండ లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో మండల ప్రభుత్వ వైద్యులు గా ఉండి కొన్ని సంవత్సరాలు గా మండల ప్రజలకు వైద్య సేవలు అందించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలు అందించి నందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రశంసా పత్రాలు,ఉత్తమ డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారు. డాక్టర్ హన్మంత రావు మరణం చాలా బాధకరం అంటూ మండల ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు.